
ప్రజా నేతకు
స్వాగతం.. సుస్వాగతం..
బొల్లా గిరిబాబు
పేద ప్రజల అభ్యున్నతియే మీ జీవన గమ్యం..
ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూ..
అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్న
రాష్ట్ర రథసారధి నేడు వినుకొండలో జరిగే మూడవ విడత
"చేదోడు పథకం" కార్యక్రమానికి విచ్చేయుచున్న
గౌ॥ మాన్యశ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి
మరియు రాష్ట్ర మంత్రివర్యులకు, అధికారులకు, అతిధులకు
మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు..
తేది: 30-01-2023 సోమవారం ఉ॥ 9.00 గం॥లకు
వేదిక: వెల్లటూరు రోడ్డులోని బొల్లా బ్రహ్మనాయుడు అతిధిగృహం స్థలంలో, వినుకొండ.
VALLHABHA
MOUNT NEXT
A NEXT LEVEL LIFESTYLE
వినుకొండ పట్టణంలో
ప్రప్రథమంగా
గేటెడ్ కమ్యూనిటి
నిర్మిస్తున్న ఏకైక సంస్థ
వల్లభ హోమ్స్
VALLHABHA
HOMES
Building Joys Forever!
Vallhabha
Every Drop is Pure..
వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రై.లిమిటెడ్
వెంకుపాలెం గ్రామం వినుకొండ; కాణిపాకం చిత్తూరు; మల్కాపూర్ హైదరాబాద్
సెల్: 99851 03777, 93810 27234, 98857 35363, 91211 55555
వల్లభ ఫీడ్స్ ప్రై.లిమిటెడ్
బైపాస్‌రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా.
సెల్: 97041 96777, 96408 36999
తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలు
పిడుగురాళ్ళ
సదా మీ సేవలో... బొల్లా బ్రహ్మనాయుడు, శాసనసభ్యులు, వినుకొండ నియోజకవర్గం

క్లుప్తంగా

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



నగరంపాలెం: బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు అన్నారు. బ్రాడీపేటలోని బ్యాంక్ కార్యాలయ ఆవరణలో ఆదివారం గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ రిటైర్డు ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీఈఓ కృష్ణవేణి, విశ్రాంత జీఎం పి.శివన్నారాయణ, జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు, కార్యదర్శులు జగన్నాధరెడ్డి, బాలాజీవరప్రసాద్, కోశాధికారి టి.నరసింహారావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వి.రాధాకృష్ణమూర్తి, విజయవాడ సంఘ కార్యదర్శి రవి, సలహాదారుడైన బీవీఎస్ శర్మలు మాట్లాడారు.

తెనాలిలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

తెనాలిఅర్బన్: జేవీఎస్ క్రాంతి కోచింగ్ సెంటర్, ఎస్ఎస్ కంప్యూటర్ అకాడమి, గణేష్ మణికంఠ మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెట్టి విజయకృష్ణ, రమేష్, శివనాగరాజు, రాంబాబు, సీహెచ్.ఉమాదేవి, జె.ఎబినైజర్, శివ తదితరులు పాల్గొన్నారు.

రుక్మిణీ కృష్ణుల కల్యాణం

పాత గుంటూరు: బ్రాడీపేట 2వ లైనులోని శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత ఓంకారక్షేత్రంలో సీతారామాంజనేయ నగర సంకీర్తనా సంఘం ఆధ్వర్యంలో 89వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు, 93వ సంఘ వార్షికోత్సవాలు విశేషంగా జరుగుతున్నాయి. ఆదివారం రుక్మిణీ సమేత కృష్ణ భగవానుడికి విశేషార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు బుజ్జి బృందం నిర్వహణలో వేద మంత్రాల నడుమ రుక్మిణీ కృష్ణుల విశేషాలను వివరిస్తూ కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. దంపతుల ముత్యాల తలంబ్రాలు, మహాహారతి, మంత్ర పుష్పం, అర్చకుల ఆశీర్వాదం అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ముప్పు హరగోపాల్ సోదరుల భక్తి సంగీతం, మంచికంటి వెంకట సత్యవతి మద్రామాయణ ప్రవచనం భక్తులను అలరించింది. కార్యదర్శి నంబూరి శ్రీవేంకటనారాయణమూర్తి పర్యవేక్షించారు.

ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్రవేసిన జమున

లక్ష్మీపురం: సినీ నటి జమున మరణంతో ఒక నాటి మేటి తారల తరం ముగిసినట్లు అయిందని, అనేక సినిమాల్లో అపూరూపమైన పాత్రలు పోషించి ప్రేక్షకుల గుండెల్లో జమున చెరగని ముద్ర వేశారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి, సంగీత విధ్వాంసుడు పి.మొగిలి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సినీ నటి జమున సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెండి తెరను ఏలిన అభినయ తార జమున చలాకీ చిన్నదిగా, సత్యభామగా అభిమానుల మనసులు దోచిన వన్నెల దొరసానిగా పేరుగాంచారన్నారు. సంస్థ సీనియర్ సభ్యులు రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి, పి.ఘన శ్యామాచార్యులు, సాయిబాబు, రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

వైభవంగా విజయ గణపతి స్వామి కల్యాణం

పాత గుంటూరు: ఎస్వీఎన్ కాలనీలోని విజయ గణపతి స్వామి అష్టాదశ(18) వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహం, పంచ గవ్యారాధన, వాస్తు పూజ, వాస్తు హోమం, విశేష హోమం తదితర కార్యక్రమాలు వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. వట్టికూటి పూర్ణచంద్రరావు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

రాష్ట్ర ఫెన్సింగ్ పోటీల్లో దేవేందర్‌కు స్వర్ణం

గుంటూరు వెస్ట్ (క్రీడలు): ఈ నెల 28న కర్నూలులో జరిగిన 66వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ క్రీడా విభాగంలో గుంటూరుకు చెందిన ముంజుంపల్లి దేవేందర్ వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం, టీం ఈవెంట్‌లో కాంస్య పతకాలు గెలుపొందాడని శాప్ కోచ్ కె.సంగీత్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో జరగనున్న జాతీయ పోటీల్లో పాల్గొంటాడన్నారు. దేవేందర్ విద్యనభ్యసిస్తున్న ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, యాజమాన్యం అభినందనలు తెలిపారన్నారు.

ద్విచక్ర వాహనాల సీజ్

గుంటూరు ఈస్ట్: నెంబర్ ప్లేట్లు లేని రెండు ద్విచక్రవాహనాలను పట్టాభిపురం పోలీసులు సీజ్ చేశారు.

లోకేష్ యాత్ర కమెడియన్ పాదయాత్రలా ఉంది

సంస్కృత, తెలుగు అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి

పిడుగురాళ్ల: ఒక కమిడియన్ పాదయాత్ర చేస్తే కామెడి తప్ప ఇంక ఏమీ ఉండదని, రాష్ట్ర ప్రజలంతా లోకేష్ పాదయాత్ర గురించి అనుకుంటున్నారని సంస్కృత, తెలుగు అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. పిడుగురాళ్ల పట్టణం జానపాడు రోడ్డులోని సత్యసాయి కల్యాణ మండపంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమి ఆధ్వర్యంలో సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం అనే అంశంపై మేధావులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీపార్వతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలు, పార్టీలకతీతంగా సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు నేడు భారతదేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యరంగాలను ప్రతి పేదవాడికి అందించి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. లోకేష్ పాదయాత్రలో తారకరత్నకు గుండెపోటు వస్తే కనీసం హాస్పటల్‌కు వెళ్లి



మాట్లాడుతున్న నందమూరి లక్ష్మీపార్వతి, చిత్రంలో ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని

పరామర్శించలేని చంద్రబాబునాయుడు రాజకీయాలు ఉన్నాయని విమర్శించారు. చివరకు లోకేష్ పాదయాత్రలో నడవలేక ఇబ్బందులు పడుతున్నారని, చూస్తే జాలిగా ఉందని, తన సొంత పార్టీ వారే తెలుపుతున్నారని అన్నారు. లోకేష్ పాదయాత్ర చివరకు ఐరన్‌లెగ్‌గా అభివర్ణిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు సమావేశాలకు భారీ సంఖ్యలో ప్రజల ప్రాణాలను బలిగొన్నారు. నేడు లోకేష్ యాత్ర కూడా అదే బాటలో నడిచే అవకాశాలు ఉన్నాయని, మానవత్వం లేని చంద్రబాబు, లోకేష్ ఇద్దరు స్వభావం చూస్తేంటే అసహ్యం వేస్తుందన్నారు. లోకేష్ జన్మలో నాయకుడు కాలేడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలలో 98 శాతం అమలు చేయటమే సుపరిపాలన అన్నారు. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించటం దుష్ట పరిపాలనకు నిదర్శనమన్నారు. వలంటీర్ వ్యవస్థను తెలుగుదేశం అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చెప్పకపోవటానికి నిదర్శనమే సుపరిపాలన అన్నారు. దివంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీని తెలుగుదేశం పార్టీ గతంలో విమర్శించి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని కొనసాగించక తప్పలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఏ ప్రభుత్వం తొలగించలేకపోవటమే సుపరిపాలన అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మీడియా గవర్నర్ సుందరరామ్ శర్మ, బాలగంగాధర్‌రెడ్డి, జాన్‌బాబు, కోటిరెడ్డి, రాజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు రాజ్యాంగ వెలుగునిచ్చిన అంబేడ్కర్

మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం ద్వారా వెలుగులు పంచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆదివారం మండలంలోని మొసలిపాడులో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, క్షీరాభిషేకం చేశారు. పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి యువత అంబేడ్కర్ బావజాలాన్ని వంటపట్టించుకుని.. ఆయన అడుగుజాడల్లో నడిచినట్లయితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. వెనుకబాటు తనం అంతమొందాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగడమే ఏకైక మార్గమన్నారు. నిరంతరం అంబేడ్కర్ మాటలను దృష్టిలో ఉంచుకుని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విజయవాడలో ఏర్పాటు చేస్తున్న అంబేడ్కర్ స్మృతివనం



మొసలిపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి మేరుగ

పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చొప్పర సుబ్బారావు, ఎంపీపీ యల్లమాటి మోహన్, కొల్లూరు వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచ్‌లు కట్టుపల్లి అనిత, సనక వెంకట్రావు, గుంటూరు నీలాంబరం, ఎంపీటీసీ ఇంటూరి ప్రవీణ్, సుగ్గున అశోక్, అమిరిశెట్టి శ్రీధర్, నాయకులు సూర్యదేవర రామకృష్ణ, కట్టుపల్లి సోమయ్య, శేరు శ్రీను, కోగంటి లవకుమార్, చందోలు డేవిడ్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంపద కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రం

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య

పాత గుంటూరు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ, దేశ ప్రజలపై మరింత పన్నుల భారం మోపడంతో సామాన్య ప్రజలు జీవనం సాగించలేని స్థితిలో ఉన్నారని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య అన్నారు. ఆదివారం పాతగుంటూరులోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రైతు కార్మిక వ్యవసాయ కార్మిక కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజావ్యతిరేక, మతోన్మాద, నియంతృత్వ బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పకపోతే దేశ సంపద అంతా అదానీ, అంబానీల చేతుల్లోకి వెళుతుందని అన్నారు. ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్యాకేజీ ఇవ్వకుండా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పోలవరం ప్రాజెక్ట్ నిధుల కోసం, కడప స్టీల్ సాధన కోసం దేశవ్యాప్త ఉద్యమం చేపట్టామని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న లక్షలాదిమందితో దేశ రాజధాని ఢిల్లీలో మహా సంఘర్షణ (కార్మిక, కర్షకుల) ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. అందరూ



సభలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం వారిని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. అజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు పాశం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జె.బాలరాజు, కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

రైతాంగ జీవనానికి దర్పణం నాగలికి నా నమస్కారం

పాత గుంటూరు: సగటు రైతు శ్రమను, చెమట చుక్కను గౌరవించిన నాడే మట్టి బంగారం అవుతుందని, అన్నం ముద్ద ఆకలి తీరుస్తుందని తన కవిత్వం ద్వారా చాటి చెప్పిన మహనీయుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్య అని రచయిత్రి డాక్టర్ చిల్లర భవానీ దేవి పేర్కొన్నారు. ఆదివారం బ్రాడీపేట సీపీఎం కార్యాలయంలోని జాషువా కళా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు, కవి సోమేపల్లి వెంకటసుబ్బయ్య కలం ద్వారా జాలువారిన 'నాగలికి నా నమస్కారం' పుస్తకాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ నేపథ్యమే వెంకటసుబ్బయ్య కవితా వస్తువు అన్నారు. నానీల కవిత సంపుటిపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధిపతి డాక్టర్ ఎన్వీ కృష్ణారావు, పత్రిక సంపాదకులు చలపాక ప్రకాష్ సమీక్షించారు. కార్యక్రమాన్ని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని, ఎన్వీ సత్యనారాయణ నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, అరసం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ పలు సాహిత్యవేత్తలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్లు తగదు

ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల సందర్శన సమయంలో వెలుగు చూస్తున్న లోపాలకు కారణంగా చూపిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం తగదని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న పేర్కొన్నారు. ఆదివారం కంకరగుంటలోని ఎస్టీయూ భవన్‌లో జరిగిన సంఘ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిమ్మన్న మాట్లాడుతూ ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలలను సందర్శించడాన్ని తాము ఆహ్వానిస్తున్నామని, వెళ్లిన ప్రతిచోట సస్పెండ్ చేయడం తగదని, దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయిస్తూ, మానసికంగా ఆందోళన చెందేవిధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో అన్ని పుస్తకాలు ఒకేసారి ఇచ్చి ఉంటే, ఈరోజు వర్క్ బుక్కులు దిద్ది ఉండేవారని, అచ్చు పుస్తకాలు ఇచ్చిన నాలుగు మాసాల తర్వాత వర్క్ పుస్తకాలు ఇవ్వడం వల్లే ఈ సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్టీయూ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ సర్వీస్ నిబంధనలు అమలు చేయకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేస్తే, సమస్య పరి



మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న

ష్కారం కాదని వివరించారు. గతంలో ఎంతోమంది ఐఏఎస్ అధికారులు పాఠశాలలు సందర్శించిన సమయంలో మంచి సలహాలు, సూచనలు ఇచ్చేవారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమున్నాయో ముందుగా ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకుని ఆ తరువాత చర్యలు తీసుకుంటే మాకు అభ్యంతరం లేదని, సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడమే ధ్యేయంగా ముందుకెళ్లడం తగదన్నారు. సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు గేరా మోహనరావు, ప్రధాన కార్యదర్శి చందా నరసింహ రావు ఆర్థిక కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా కన్వీనర్ సీహెచ్ ఉమా, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ షేక్ బాజీ, నాయకులు కె. అనిల్‌కుమార్, వై.శ్యాంబాబు, ఖాజావలి, డీఏ జోసఫ్, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి కాలమాన పరిస్థితులకు అద్దంపట్టే సాహిత్యం రావాలి

పాత గుంటూరు: నేటి కాలమాన పరిస్థితులకు అద్దంపట్టే సాహిత్యాన్ని అందించాల్సిన బాధ్యత సాహిత్య సంఘాలపై ఉందని అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ హాలులో ఆదివారం నవ్యాంధ్ర రచయితల సంఘం జిల్లా శాఖ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ, ప్రత్యేక కవి సమ్మేళనం నిర్వహించారు. సభకు నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రచయిత విడదల సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ పోటీల్లో బహుమతులు, ప్రభుత్వ పురస్కారాల కోసం రచయితలు రచనలు చేయకూడదన్నారు. సినీ గేయ రచయిత వేటూరి జయంతి, గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని విజయగోలి కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం జిల్లా శాఖ అధ్యక్షుడిగా డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శిగా సయ్యద్ జానీ బాష, ఉపాధ్యక్షులుగా కాకరపర్తి సుబ్రహ్మణ్యం, సభ్యులుగా విజయ గోలి, విష్ణు



జిల్లా శాఖ నూతన కార్యవర్గంతో కలిమిశ్రీ, రమణ యశస్వి తదితరులు

మొలకల భీమేశ్వరప్రసాద్, ఆళ్ళ నాగేశ్వరరావు, కారంచేటి విజయకుమార్, కోట లీలాకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధిగా బండికల్లు జమదగ్ని బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో డాక్టర్ రమణ యశస్వి, నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకటరమణ, రచయిత్రులు పోగుల విజయశ్రీ, సిహెచ్ సుశీలమ్మ, డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ విధానాలతో అగ్రగామిగా నిలిచిన ఏపీ పోలీసు

పన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానాల ద్వారానే ఏపీ పోలీసు శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని సర్వోదయ మండలి విజయవాడ నగర అధ్యక్షుడు నరహరశెట్టి శ్రీహరి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నిబద్ధత, నిజాయతీ, సమర్థత తదితర అంశాల్లో దేశంలోనే ముందు వరుసలో ఉన్నట్లు సాక్షాత్తూ ప్రధాన మంత్రి సమక్షంలోనే కేంద్ర హోం శాఖ ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అనేక సంస్కరణల ఫలితంగానే ఇది సాధ్యమైందని తెలిపారు. ప్రధానంగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు ఈ అంశాలు ఉదాహరణలుగా వివరించారు. విద్య, వైద్యం, పోలీసు శాఖలకు సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు.

తెనాలి కలప ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా గుర్తింపు

కార్పెంటర్స్ యూనియన్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: కలప ఉత్పత్తులలో తెనాలి దేశవ్యాప్తంగా గుర్తింపును కలిగి ఉందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. నూతనంగా ఏర్పాటైన తెనాలి టౌన్ కార్పెంటర్స్ యూనియన్ ఆత్మీయ సమావేశం ఆదివారం స్థానిక మారీసుపేటలోని చెంచురామానాయుడు మున్సిపల్ హైస్కూలులో జరిగింది. యూనియన్ అధ్యక్షుడు షేక్ సమీర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ.. కలప వ్యాపారానికి తెనాలి ప్రసిద్ది అని, ఇక్కడి కార్పెంటర్లు, జంపనిలోని దారు శిల్పులు చేస్తున్న వివిధ రకాల ఫర్నీచర్, తలుపులు, దర్వాజాలు దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారని గుర్తుచేశారు. యూనియన్ నాయకులు కోరినట్టుగా సంఘం భవన నిర్మాణానికి తగిన స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆటోనగర్ తరహాలో ఒక ప్రత్యేక ప్రదేశంలో కార్పెంటర్ పరిశ్రమ కేంద్రీకృతమయ్యేలా.. తక్కువ ధరలో స్థల కేటాయింపునకు పరిశీలిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ మాట్లాడుతూ.. రెడీమేడ్ ఫర్నీచర్ రాజ్యమేలుతున్నా.. కార్పెంటర్లతో ఆర్డరిచ్చి చేయించుకున్న ఫర్నీచర్ నాణ్యతగా ఉంటుందని అభిప్రాయప



యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శివకుమార్, రాష్ట్ర నాయకులు

డ్డారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేతివృత్తుల వారికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని కొనియాడారు. ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, హెచ్ 195 రాష్ట్ర అధ్యక్షుడు వేముల కన్నా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పప్పసాని నాగేశ్వరరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కందుకూరి రామోహ్మన్, కోస్తాంధ్ర అధ్యక్షుడు లక్కోజు సింహాచలం, గుగ్గిలపు శ్రీనివాస్, పపుదేశి చంద్రశేఖర్ ప్రసంగించారు. టౌన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జలదంకి రాఘవేంద్ర, కోశాధికారి పెరికల రాంబాబు, ఇతర పాలకవర్గ నాయకులు ఎం.అనిల్‌కుమార్, నల్లబోతుల శ్రీనివాసరావు పర్యవేక్షించారు. కౌన్సిలరు షేక్ దుబాయ్ బాబు పాల్గొన్నారు.

సాయి భక్త బృందం వార్షికోత్సవం

పట్టణ గాంధీచౌక్‌లోని తెనాలి సాయి భక్తబృందం 12వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం బాబాకి అభిషేకాలను చేశారు. 9 గంటలకు సాయి సత్యవ్రతం జరిపారు. మధ్యాహ్నం 12 గంటలకు హారతినిచ్చి, అన్నప్రసాద వినియోగం చేశారు. ఈ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పూజల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యే శివకుమార్‌ను సత్కరించారు. వీరితో వైఎస్సార్ సీపీ నాయకులు ఎ.సిరి కృష్ణ, రఘురామిరెడ్డి ఉన్నారు.

మంగళగిరి గడ్డ.. వైఎస్సార్ సీపీ అడ్డా

- అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైఎస్సార్ సీపీ గుంటూరు, కృష్ణా జిల్లా రీజినల్ కో–ఆర్డినేటర్లు ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మర్రి రాజశేఖర్
- మంగళగిరిలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం
- భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు



మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గుంటూరు, కృష్ణా జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్లు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

మంగళగిరి: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గత నాలుగేళ్లలో మంగళగిరి నియోజకవర్గంలో అమలైన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో మంగళగిరి గడ్డ వైఎస్సార్ సీపీ అడ్డాగా మారిందని ఆ పార్టీ గుంటూరు, కృష్ణా జిల్లాల రీజినల్ కో–ఆర్డినేటర్లు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని తెనాలి రోడ్డు మార్కండేయ పద్మశాలీయ కల్యాణ మండపంలో పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. తొలుత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అధ్యక్షతన జరిగిన సమావేశానికి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. రీజినల్ కో–ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజల అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లు, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని, అవినీతి రహితంగా పథకాలను ఇంటింటికీ అందిస్తున్నారని వివరించారు. మరో 30 ఏళ్లు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నియోజకవర్గంలోనూ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజల్లోకి వెళ్లి సంక్షేమ పాలన గురించి వివరించాలని సూచించారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికీ అండగా నిలుస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని పేర్కొన్నారు.

బాధ్యత కార్యకర్తలదే..

మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. 2024లో మళ్లీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో రూ.వందల కోట్లతో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. నీతి, నిజాయితీతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న ఎమ్మెల్యే ఆర్కే 2024లో హ్యాట్రిక్ కొట్టి ఎమ్మెల్యే కాబోతున్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పని తక్కువ ప్రచారార్భాటం ఎక్కువ అని విమర్శించారు.

రూ.800 కోట్ల మేర సంక్షేమం.. రూ.300 కోట్లతో అభివృద్ధి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మాట్లాడుతూ గత మూడున్నరేళ్లలో నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల ద్వారా రూ.800 కోట్లకుపైగా ప్రయోజనం పొందారని వివరించారు. దీనికితోడు రూ. 300 కోట్లతో నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని కొనియాడారు. అందుకే గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి కళ్లెదుట కనిపిస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సాధించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గత టీడీపీ పాలనలో నియోజకవర్గంలో నివాసం ఉన్న మాజీ సీఎం చంద్రబాబుకు, మూడు శాఖల మంత్రిగా పనిచేసిన లోకేష్‌కు ఏ ఒక్క గ్రామంలోనైనా ఒక్క అభివృద్ధి పని చేశామని చెప్పుకునే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. లోకేష్ నాలుగు వేల కిలో మీటర్లు కాదు కదా 40 వేల కిలోమీటర్లు పొర్లుదండాలు పెట్టినా రాష్ట్రంలో టీడీపీ ఓటమి తప్పదని స్పష్టం చేశారు. మంగళగిరి వైఎస్సార్ సీపీ కంచుకోటగా మారిందని తేల్చిచెప్పారు.

పేదల కోసం పాటుపడుతున్న సీఎం

ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, విద్య, వైద్యంతో పేదల జీవన స్థితిగతులు మెరుగు పడుతున్నాయన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలలు, పూలమాలలతో వక్తలను సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు, దుగ్గిరాల జెడ్పీటీసీ మేకతోటి అరుణ, ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, మంగళగిరి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, తాడేపల్లి పట్టణ, మండల కన్వీనర్లు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, పాటిబండ్ల కృష్ణమూర్తి, పార్టీ మహిళా విభాగం కన్వీనర్లు సంకె సునీత, సంపూర్ణ శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.


బీసీ గురుకుల పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభం

సింహాచలం: విద్యార్థుల్లో జాతీయతా భావం, ఐకమత్యం, పోటీతత్వం అలవరచడానికి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే వెనుబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో సింహాచలంలోని గురుకుల పాఠశాల వేదికగా ఆదివారం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లోని బీసీ గురుకుల పాఠశాలల నుంచి 800 మంది క్రీడాకారులు హాజరయ్యారు.

ముందుగా ఈ పోటీలను ఎమ్మెల్సీ ప్రారంభించి.. మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు. గురు కుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 102 బీసీ గురుకులాల్లో 35 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. విద్యా విషయాల్లోనే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. తొలుత జిల్లాల వారీగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఇక్కడ 12 రకాల స్పోర్ట్స్, 8 రకాల గేమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింహాచలం గురుకుల పాఠ శాల, కళాశాల ప్రిన్సిపాల్ డి.సత్యారావు, ఆయా పాఠశాలల నుంచి వచ్చిన 60 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, 20 మంది రిఫరీలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విన్యాసాలు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల సందర్భంగా ప్రారంభ వేడుకల్లో ఆయా పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. వందన సమర్పణను విశేషంగా క్రీడాకారులు నిర్వహించారు.



పులిచింతల నీటి నిల్వ


అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 41.3880 టీఎంసీలు. ఎగువ నుంచి 2000 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నాయి. దిగువకు 2000 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్: కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 2,519 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాలువకు 1,465 క్యూసెక్కులు వదిలారు.

కరోనా జీరో



గుంటూరుమెడికల్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్


నేడు పోలీసు స్పందన రద్దు

నరసరావుపేట: వినుకొండలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే స్పందనను రద్దు చేశారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి కుష్టు వ్యాధిపై అవగాహన

గుంటూరుమెడికల్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్పర్శ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ జె.హనుమంతరావు తెలిపారు. కుష్టు వ్యాధి బాధితుల పట్ల వివక్ష చూపకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి 15 రోజుల పాటు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో స్పర్శ్ లెప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి స్పర్శ్ కార్యక్రమం గురించి ప్రజలకు సందేశం ఇస్తారని పేర్కొన్నారు. జిల్లా ప్రజలంతా అవగాహన కార్యక్రమంలో భాగస్వాములై కుష్టు రహిత సమాజం కోసం చేయిచేయి కలపాలని పిలుపునిచ్చారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 568.00 అడుగుల వద్ద ఉంది. ఇది 251.5570 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 10,500, ఎడమకాలువకు 8,280, ఎస్ఎల్‌బీసీకి 2,400, వరదకాలువకు 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 21,500 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 21,500 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 840.70 అడుగుల వద్ద ఉంది. ఇది 62.9400 టీఎంసీలకు సమానం.

నేడు చేదోడు లబ్ధిదారుల సమావేశం

బాపట్ల: చేదోడు లబ్ధిదారుల సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదివారం తెలిపారు. జిల్లాలోని కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

సమగ్ర పంటల విధానం పరిశీలన

నాగులుప్పలపాడు: సమగ్ర పంటల సాగు ప్రకాశం, బాపట్ల జిల్లాల కలెక్టర్లు దినేష్‌కుమార్, విజయకృష్ణన్ ఆదివారం పరిశీలించారు. నాగులుప్పలపాడులోని 216 జాతీయ రహదారి పక్కనే బడ్డీ కొట్టు వద్ద టీ తాగిన అనంతరం పక్కనే ఉన్న పొగాకు బ్యారన్‌ల సాగు, ఆకు రెల్లడం, అల్లకం వంటి విధానాలపై ఆరా తీశారు. పొగాకు రైతులతో క్యూరింగ్, గ్రేడింగ్ విధానాలతో పాటు దిగుబడి అంశాలపై చర్చించారు. అలాగే మిరప, శనగ పంటల్లో వచ్చిన తెగుళ్లపై రైతాంగం కలెక్టర్ల దృష్టికి తీసుకురాగా.. వ్యవసాయ శాఖతో చర్చించి ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గుండ్లకమ్మ నది నుంచి పంటలకు నీటి లభ్యతపై మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో చివరి పంట వరకు నీటికి ఇబ్బంది లేకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

దుర్గమ్మకు వెండి గంగాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ ఆలయంలో మహా నివేదనకు అవసరమైన వెండి గంగాళాన్ని హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఆదివారం బహూకరించారు. అన్విత కుటుంబం సుమారు 3.380 కిలోల వెండితో తయారు చేయించిన గంగాళాన్ని ఆదివారం ఆలయ ఈఓ భ్రమరాంబకు అందజేశారు. సుమారు రూ.2.75 లక్షలతో తయారు చేయించిన వెండి గంగాళాన్ని నిత్యం అమ్మవారి నివేదన సమయంలో ఆహార పదార్థాలను తీసుకు వెళ్లేందుకు ఉపయోగించాలని దాతలు ఆలయ ఈఓను కోరారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనం అనంతరం దాతలకు అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం, శేషవస్త్రాలు బహూకరించారు.

నేడు వినుకొండలో సీఎం పర్యటన

- జగనన్న చేదోడు పథకం నగదు విడుదల చేయనున్న సీఎం జగన్
- సీఎం హోదాలో తొలిసారి వినుకొండలో పర్యటన
- సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- పల్నాడు జిల్లాలో 12,751 మంది లబ్ధిదారులకు నేడు రూ.12.75 కోట్లు జమ



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై చర్చిస్తున్న మంత్రి రజిని, ఎమ్మెల్యే బొల్లా, కలెక్టర్ శివశంకర్

సాక్షి, నరసరావుపేట: పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. రజిక, నాయీబ్రాహ్మణులు, దర్జీల సంక్షేమం కోసం ఏటా రూ.10 వేల చొప్పున అందిస్తున్న జగనన్న చేదోడు పథకం మూడో విడత నగదు జమను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. వినుకొండ పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో ఉన్న బ్రహ్మనాయుడు ఎస్టేట్ వద్ద భారీ బహిరంగ సభలో నగదు జమ రాష్ట్ర స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చేసింది. జిల్లాకు చెందిన మంత్రి విడదల రజిని, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఆదివారం వినుకొండలో సభకు జరుగుతున్న ఏర్పాట్ల తీరు పర్యవేక్షించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో వినుకొండకు వస్తున్న తొలి పర్యటన కావడంతో సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చే జనాలకు ఏ ఇబ్బంది కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

జగనన్న చేదోడు పథకం కింద పల్నాడు జిల్లాలో రజక, నాయీబ్రాహ్మణులు, దర్జీలకు కలిగిన లబ్ధి ఇలా..

విడత	లబ్ధిదారుల సంఖ్య	నగదు లబ్ధి రూ.కోట్లలో
మొదటి	7,529	7.53
రెండో	10,402	10.40
మూడో (నేడు)	12,751	12.75
మొత్తం	30,682	30.68

పటిష్ట బందోబస్తు..

జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తోంది. జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆదివారం వినుకొండలో బందోబస్తు వివరాలను సమీక్షించారు. సీఎం పర్యటన సందర్భంగా అదనపు ఎస్పీ ఒకరు, నలుగురు డీఎస్పీలు, 9 మంది సీఐలు, 34 మంది ఎస్ఐలు, 115 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 176 మంది కానిస్టేబుళ్లు, 100 మంది హోంగార్డులతో కలిపి మొత్తం 439 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించనున్నారు. వీవీఐపీ, వీఐపీలు వచ్చే హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రహదారి వెంబడి బందోబస్తు విధులకు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రముఖులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రతలు తీసుకుంటూ, వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాల గురించి వారికి తెలియజేయాలన్నారు. పర్యటన ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని ఎస్పీ ఆదేశించారు. హెలిప్యాడ్, సభ ప్రాంగణంలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. వీవీఐపీ పర్యటనకు సంబంధించి కాన్వాయ్ రిహార్సల్స్‌ను ఎస్పీ పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సభా వేదిక వద్ద ఏర్పాటు చేసే గ్యాలరీలు, సభా వేదిక చుట్టూ పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, డీఎస్పీలు విజయభాస్కర్, రవిచంద్ర, జయరాంప్రసాద్, షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



భద్రత చర్యలపై సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



ముఖ్యమంత్రి సభా వేదిక ఏరియల్ వ్యూ

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వినుకొండ నియోజకవర్గంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉంది. రజక, నాయీబ్రాహ్మణ, దర్జీల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన చేదోడు పథకం నగదు జమను ఇక్కడ చేస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలు. సీఎం పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలి.

– బొల్లా బ్రహ్మనాయుడు, వినుకొండ ఎమ్మెల్యే



అభిమానులు ఏర్పాటు చేసిన ఎయిర్ బెలూన్లు

1 నుంచి టెన్త్ విద్యార్థులకు అల్పాహారం



గుంటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులు (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అల్పాహారం అందించనున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా తెలిపారు. జెడ్పీ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేందుకు వీలుగా జెడ్పీ నిధులతో ముద్రించి పంపిణీ చేసిన 'జగనన్న విద్యాజ్యోతి' స్టడీ మెటీరియల్ ఎంతో ప్రయోజనం చేకూర్చిందని చెప్పారు. పాఠశాలల్లో సాయంత్రం వేళల్లో అదనపు తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు జెడ్పీ నుంచి నిధులు కేటాయించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని 36 వేల మంది విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అల్పాహారాన్ని అందించేందుకు రూ.50 లక్షలకు పైగా నిధులు కేటాయించాల్సిఉందని అంచనా వేశామని పేర్కొన్నారు. అదనపు తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు ఖాళీ కడుపుతో ఉండాల్సివస్తున్న దృష్ట్యా, వారికి అల్పాహారాన్ని అందించే విధంగా జెడ్పీ నిధుల నుంచి కేటాయింపులు జరుపుతామని చెప్పారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పేరెంట్స్ కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. దీనిపై మూడు జిల్లాల విద్యాశాఖాధికారులకు సమాచారాన్ని పంపినట్లు వివరించారు. ఫిబ్రవరి 4న జరగనున్న జెడ్పీ సర్వసభ్య సమావేశంలో టెన్త్ విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు.

వార్షిక బడ్జెట్ రూ.1,154 కోట్లు

- చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా అధ్యక్షతన ఆమోదించిన స్థాయీ సంఘం
- ఇందులో జెడ్పీ బడ్జెట్ రూ.61.26 కోట్లు
- పీఆర్ ఇంజినీరింగ్ విభాగ బడ్జెట్ రూ.985.29 కోట్లుగా అంచనా
- ఆర్‌డబ్ల్యూఎస్ బడ్జెట్ రూ.145.96 కోట్లు
- బడ్జెట్‌పై చర్చించేందుకు ప్రత్యేకంగా సమావేశమైన స్థాయీ సంఘం
- ఫిబ్రవరి 4న సర్వసభ్య సమావేశంలో కీలకం కానున్న బడ్జెట్ ఆమోదం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, పక్కన సీఈవో శ్రీనివాసరెడ్డి, సభ్యులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి 2023–24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా ప్రజా పరిషత్ రూ.1,154 కోట్ల 47 లక్షలతో రూపొందించిన అంచనా బడ్జెట్‌కు స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది. ఆదివారం జెడ్పీ కార్యాలయంలోని చైర్‌పర్సన్ చాంబర్లో జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అధ్యక్షతన ప్రణాళిక–ఆర్థిక స్థాయీ సంఘం సమావేశమైంది. ప్రధానంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ 2022–23 వార్షిక సవరణ బడ్జెట్‌తో పాటు 2023–24 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌పై చర్చించారు. జెడ్పీ పరిధిలో ఆదాయ వ్యయాలకు సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.61.26 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌ను గత స్థాయీ సంఘ సమావేశంలో ఆమోదించారు. అయితే పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాలతో పాటు గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో చేపట్టాల్సిన పనులకు ప్రభుత్వంతో పాటు వివిధ పథకాల ద్వారా వచ్చే నిధుల అంచనాలతో ప్రతిపాదించిన బడ్జెట్‌ను జెడ్పీ ఆమోదం పొందాల్సిన దృష్ట్యా ప్రత్యేకంగా స్థాయీ సంఘం భేటీ అయింది. బడ్జెట్ అంచనా ప్రతిపాదనలపై నిర్వహించిన సమావేశంలో సభ్యులతో పాటు ఆయా శాఖల అధికారులతో చర్చించిన కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి ఫిబ్రవరి 4వ తేదీ జరగనున్న జెడ్పీ సర్వసభ్య సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలు ఉంచాలని నిర్ణయించారు. సర్వసభ్య సమావేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి సభ్యులందరి అంగీకారంతో ఆమోదించాలనే నిర్ణయానికి వచ్చారు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు ప్రతిపాదించిన బడ్జెట్‌లో రూ.38.04 కోట్లకు సంబంధించి జెడ్పీ మంజూరు చేసిన పనులు ఇంజినీరింగ్ శాఖకు ఆదాయంగా పరిగణించని దృష్ట్యా, సంబంధిత మొత్తాన్ని బడ్జెట్‌లో తగ్గించారు.

జెడ్పీ ఆమోదం కోసం పెట్టడంపై అభ్యంతరం..

పీఆర్, ఆర్‌డబ్ల్యూస్ ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలను జెడ్పీకి పంపి, వాటిని జెడ్పీ స్థాయీ సంఘ ఆమోదం కోసం పొందుపర్చడంపై సీఈవో డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. జెడ్పీ వార్షిక బడ్జెట్ రూ.61 కోట్లు ఉండగా ఈ రెండు శాఖల నుంచి దాదాపు రూ.1,100 కోట్ల అంచనాతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను తాము ఆమోదించడం ఏమిటని ఆయా శాఖల అధికారులను ప్రశ్నించారు. జెడ్పీతో సంబంధం లేకుండా ప్రభుత్వ అనుమతితో చేసిన పనులను జెడ్పీ ఆమోదించడం ఏమిటని చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఫిబ్రవరి 4న జరిగే సర్వసభ్య సమావేశంలో అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుందని, సర్వసభ్య సమావేశానికి పూర్తి వివరాలతో రావాలని అధికారులను ఆదేశించారు.

పశు సంపద మేలుకు సీఎం కృషి

- ఉత్సాహభరితంగా చివరి రోజు ఎడ్ల బలప్రదర్శన పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి కాకాణి

నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పశు సంపద మేలుకు విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, కో–ఆపరేటివ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు. రైతు సంబరాల్లో భాగంగా గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మెమోరియల్‌పై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సత్తెనపల్లి రోడ్డులోని డీఎస్ఏ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభరాజాల బండలాగుడు బలప్రదర్శన పోటీలు ఆదివారంతో చివరకు చేరుకున్నాయి. ముఖ్యఅతిథులుగా మంత్రితో పాటు ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, డాక్టర్ శ్రీదేవి, రాష్ట్ర అగ్నిటెక్నాలజీ మిషన్ వైస్ చైర్మన్ ఏఎంఎస్ నాగిరెడ్డి హాజరయ్యారు. పోటీల్లో పాల్గొన్న ఎడ్ల యజమానులకు షీల్డు, కిట్లు అందజేసి సత్కరించారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ వ్యవసాయం యాంత్రీకరణకు మారిన పరిస్థితుల్లో ఎడ్లను పెంచడం, పందేలకు సిద్ధం చేయడం, పందేలు నిర్వహించడం ఎంతో వ్యయప్రయాసలతో కూడిన అంశమన్నారు. రైతులకు వ్యవసాయం, ఎడ్లతో అనుబంధం విడదీయలేనిదన్నారు. నాలుగేళ్లుగా పందేలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అభినందనీయుడని రైతుల హర్షధ్వానాల మధ్య తెలిపారు. ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ పశు సంపదను పోషిస్తున్న రైతులు అభినందనీయులన్నారు.



బహుమతులు అందజేస్తున్న మంత్రి కాకాణి, అగ్నిటెక్నాలజీ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి

ఈ సందర్భంగా జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో విజేతలైన ఎడ్ల యజమానులకు నగదు బహుమతులను అందజేశారు.

ఉత్సాహభరితంగా చివరి రోజు ఎడ్ల పోటీలు..

ఎడ్లపోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భారీగా రైతులు తరలివచ్చారు. కేరింతలు, ఈలల మధ్య పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. కార్యక్రమంలో పల్నాడు జిల్లా డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మిట్టపల్లి రమేష్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయి మార్కొండారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, పిల్లి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు వెన్నపూస నాగిరెడ్డి, ఇప్పల దానారెడ్డి, నిర్వాహక కమిటీ సభ్యులు చల్లా నారపరెడ్డి, పొలిమేర వెంకటరెడ్డి, మూరే రవీంద్ర, పొనుగోటి వెంకటరావు, కనకా పుల్లారెడ్డి, లక్కు కృష్ణారెడ్డి, వంపుగుడిజాన్, గాడిపర్తి సీతయ్య పోటీలను పర్యవేక్షించారు. శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి రెఫరీలుగా, వ్యాఖ్యాతగా సూరపునేని రాధాకృష్ణ వ్యవహరించారు.

పారిశ్రామిక ప్రగతి పరుగులు

- జిల్లాలో కొత్తగా 190 పరిశ్రమలు
- ఈ ఏడాది కొత్తగా 104 పరిశ్రమలకు అనుమతులు
- జిల్లాలో కొత్తగా మూడు క్లస్టర్లు
- మంగళగిరిలో చేనేత, బంగారు పరిశ్రమ క్లస్టర్స్
- తెనాలిలో దాల్‌మిల్ క్లస్టర్
- ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం

పరిశ్రమలు ప్రగతికి చిహ్నాలు. ఏ ప్రాంతమైనా అభివృద్ధిలో దూసుకుపోవాలంటే పరిశ్రమల స్థాపన ఎంతో ముఖ్యం. పారిశ్రామికీకరణ సాధించే ప్రాంతాలు ఆధునిక జీవన కేంద్రాలుగా వెలుగొందుతాయి. గుంటూరు జిల్లాలో పారిశ్రామిక ప్రగతి పరుగులు తీస్తోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జిల్లాలో పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తూ అభివృద్ధిని ఉరకలెత్తిస్తున్నారు.



మంగళగిరిలో ఏర్పాటు చేసిన గోల్డ్‌క్లస్టర్

సాక్షి ప్రతినిధి, గుంటూరు: గుంటూరు జిల్లాలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోంది. జిల్లా విభజన తర్వాత ముఖ్యమైన పరిశ్రమలు అన్నీ పల్నాడు జిల్లాలోకి వెళ్లినా గుంటూరు జిల్లాలో కూడా పరిశ్రమల ఏర్పాటు దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇప్పటికీ జిల్లాలో రూ.1230.25 కోట్ల పెట్టుబడితో 26 భారీ పరిశ్రమలు నడుస్తున్నాయి. వీటిలో 7,840 మంది ఉపాధి పొందుతున్నారు. 439 సూక్ష్మ, చిన్న పరిశ్రమల ద్వారా 2,138 మందికి ఉపాధి లభిస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి విధానం ద్వారా 2020–23 వరకూ 190 యూనిట్లకు 1,446 లక్షల రూపాయలు వివిధ రాయితీలు ఇచ్చారు. ప్రధానమంత్రి ఉపాధి పథకం ద్వారా జిల్లాలో 2022–23కి గాను 104 యూనిట్లకు 456.18 లక్షల రూపాయలు సబ్సిడీ అందించారు. ఇప్పటి వరకు సింగిల్ డెస్క్ ద్వారా గత మూడు సంవత్సరాల నుంచి 3,922 మందికి వివిధ పరిశ్రమలు స్థాపించుకోవడానికి జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా అనుమతులు ఇవ్వడం జరిగింది. పీఎంఈజీపీ పథకం ద్వారా 368 మంది లబ్ధిదారులకు 1866 లక్షల రూపాయల మార్జిన్ మనీ రూపంలో అందజేశారు.

క్లస్టర్ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళిక..

చిన్న తరహా పరిశ్రమలతో పాటు వివిధ రంగాలను క్లస్టర్ స్థాయిలో అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి నిర్ణయించారు. దీనికోసం జిల్లాలో పలు రంగాలను గుర్తించారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఒకే రకమైన పరిశ్రమలు ఒకేచోట ఉన్నప్పుడు వారందరికీ ఒకేచోట మార్కెటింగ్, ఇతర సదుపాయాలు కల్పించేందుకు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని నిర్ణయించారు.

పది కోట్లతో కోల్డ్ స్టోరేజీకి ప్రతిపాదనలు..

దాల్‌మిల్ క్లస్టర్‌ను తెనాలిలో ఏర్పాటు చేసేందుకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేశారు. పది కోట్ల రూపాయల వ్యయంతో కోల్డ్ స్టోరేజిని స్థాపించడం కోసం ఎంఎస్ఎంఈ కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు పంపారు. ఇందులో 80 శాతం వ్యయం కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్‌గా వస్తుంది. ఐదు శాతం మాత్రమే లబ్ధిదారులు తమ వాటాను సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ క్లస్టర్ అమలులోకి వస్తే తెనాలిలోని దాల్‌మిల్ యాజమాన్యాలు ముడి సరుకులు, ఉత్పత్తి చేసిన సరుకులను నిల్వ ఉంచుకుని మంచి ధర వచ్చినప్పుడు మార్కెటింగ్ చేయడానికి ఉపయోగపడుతుంది.

మంగళగిరిలో ఖాదీ, టెక్స్‌టైల్ క్లస్టర్

మంగళగిరిలో సుమారు రెండు వేల మంది చేనేత కార్మికులు ఉన్నారు. మగ్గాలపై చీరలు నేసి వివిధ షాపులకు వేసి అమ్మకాలు జరుపుతుంటారు. వారందరికీ ఒకేచోట మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు చేపట్టడంతో పాటు, వారి వ్యాపార అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశారు. ఇక్కడ ఖాదీ, టెక్స్‌టైల్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి రూ.10 కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించారు. దీనికి స్థలం కోసం మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను సంప్రదించారు. త్వరలో స్థలం కేటాయిస్తే పనులు ప్రారంభించేందుకు పరిశ్రమల శాఖ అధికారులు సన్నద్ధంగా ఉన్నారు. ఈ క్లస్టర్ వల్ల మంగళగిరి ప్రాంతంలో ఎక్కువగా ఉన్న చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుంది.

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి చర్యలు



చిన్న తరహా పరిశ్రమలు, చేతి వృత్తులు అభివృద్ధి చెందేలా చర్యలు చేపడుతున్నాం. దీనిలో భాగంగానే ఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను రూపొందించడం జరిగింది. ఆయా పరిశ్రమలు ఒకే చోట ఉన్నప్పుడు వారికి కావాల్సిన సదుపాయాలన్నీ ఒకేచోట అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆయా పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు వారికి జీవనోపాధి మరింత మెరుగుపడుతుంది.

– సుధాకర్, డెప్యూటీ డైరెక్టర్, పరిశ్రమల శాఖ

వెండి, బంగారం క్లస్టర్‌కు రూపకల్పన

తెనాలిలో వెండి, బంగారం క్లస్టర్ ప్రారంభించేందుకు పది కోట్ల రూపాయల వ్యయంతో తయారు చేసిన ప్రణాళికలను ఎంఎస్ఎంఈ కార్పొరేషన్‌కు పంపారు. ఈ క్లస్టర్ ద్వారా బంగారపు ఉత్పత్తులు తయారు చేసే వారికి అత్యాధునిక యంత్ర పరికరాలు ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఏర్పడుతుంది. మంగళగిరిలో ఐదు కోట్ల రూపాయలతో స్ఫూర్తి పథకం ద్వారా గోల్డ్ క్లస్టర్‌ను స్థాపించడం జరిగింది. దీనిలో అత్యాధునిక యంత్రాలతో హాల్ మార్కింగ్‌తో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయడం జరుగుతోంది. దీనిలో 90 శాతం కేంద్ర ప్రభుత్వ వాటా కాగా, పది శాతం లబ్ధిదారుల వాటాగా నిర్ణయించడం జరిగింది. ఇవి కాకుండా ఇత్తడి, స్టీల్ పాత్రలు తయారు చేసే కార్మికుల అభివృద్ధి కోసం తెనాలిలో ఒక క్లస్టర్, ఫాబ్రికేషన్ యూనిట్స్ కోసం గుంటూరు ఆటోనగర్‌లో మరో క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు డీపీఆర్‌లు తయారు చేస్తున్నారు.

ఎడ్ల బలప్రదర్శన పోటీల సీనియర్స్ విజేత కానూరు



సీనియర్స్ విభాగంలో మొదటి విజేతకు నగదు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ శ్రీదేవి

నరసరావుపేట: రైతు సంబరాల్లో భాగంగా గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మెమోరియల్‌పై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సత్తెనపల్లిరోడ్డులోని డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలు ఆదివారం ముగిశాయి. చివరిరోజు సీనియర్స్ విభాగంలో నిర్వహించిన పందేలకు తొమ్మిది జతలు హాజరు అయ్యాయి.



సీనియర్స్ విభాగంలో విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, జగన్‌మోహనరావు, శ్రీదేవి

మొదటి, తృతీయ విజేతలుగా కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన దేవబత్తుని సుబ్బారావు ఎడ్ల జతలు గెల్చుకోగా, కాకుమానుకు చెందిన నక్కా ఆనందబాబు ఎడ్లజత ద్వితీయ బహుమతిని పొందింది. సీనియర్స్ విభాగంలో విజేతలకు ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డితో పాటు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీదేవి అందజేశారు.

విజయకీలాద్రిపై బ్రహ్మోత్సవాలు

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై 6వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి చంద్రప్రభ వాహనంపై, శ్రీరామచంద్రమూర్తి హనుమద్ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. చినజీయర్‌స్వామి పర్యవేక్షణలో విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై కొలువైన పెరుమాళ్ల సామూహిక శాంతి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రెండు మ్యాచ్‌లలో బ్యాట్స్‌మెన్‌దే హవా

- మూడో మ్యాచ్‌లో బౌలింగ్ మాయాజాలం
- ఉత్కంఠభరితంగా సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

Regional sponsor   District sponsor

నరసరావుపేట ఈస్ట్: నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల క్రీడామైదానంలోని క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్‌లీగ్ క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. ఆదివారం నిర్వహించిన మూడు మ్యాచ్‌లలో రెండు మ్యాచ్‌లలో బ్యాట్స్‌మెన్‌ల హవా కొనసాగగా, మూడో మ్యాచ్‌లో బౌలర్లు మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించారు. మ్యాచ్‌లకు అంపైర్లుగా పి.అజయ్, కె.నవీన్‌రెడ్డి, జె.కోటేశ్వరరావు వ్యవహరించారు. ఎస్‌ఈసీ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు ఎల్.కృష్ణారెడ్డి, నిట్ కళాశాల పీడీ రాజేంద్రబాబు మ్యాచ్‌లను పర్యవేక్షించారు.

నేటి మ్యాచ్‌ల వివరాలు
నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో భాగంగా సోమవారం మూడు మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. మొదటి మ్యాచ్ బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల- ఎస్‌కేఆర్‌బీఆర్ డిగ్రీ కళాశాల జట్లు, రెండో మ్యాచ్‌లో నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల- ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల జట్లు, మూడో మ్యాచ్ కళ్లం హరనాథ్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల- మొదటి మ్యాచ్ విజేత జట్టు తలపడనున్నాయి.

బాపట్లను గెలిపించిన కార్తీక్...



మొదటి మ్యాచ్ విజేత బాపట్ల జట్టు (ఇన్‌సెట్) కార్తీక్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ (బాపట్ల)

నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో భాగంగా ఆదివారం నిర్వహించిన మొదటి మ్యాచ్‌లో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల జట్టు రెండు వికెట్ల తేడాతో సత్తెనపల్లి నలందా ఫార్మసీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన నలందా జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన బాపట్ల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. జట్టులోని కార్తిక్ 18 బంతుల్లో 6 బౌండరీలతో 35 పరుగులు సాధించాడు. నలందా బౌలర్లు షరీఫ్, పిచ్చయ్యలకు చెరో మూడు వికెట్లు లభించాయి. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నలంద జట్టు 9 ఓవర్లకు 60 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. మెరుపు ఇన్నింగ్స్‌తో 35 పరుగులు సాధించిన బాపట్ల బ్యాట్స్‌మెన్ కార్తీక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది.

పరుగుల వరద... కళ్లం విజయకేతనం



రెండవ మ్యాచ్ విజేత కళ్లం జట్టు (ఇన్‌సెట్) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అఫ్రీద్ (కళ్లం జట్టు)

కళ్లం హరనాథ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల- ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ జట్లు తలపడ్డ రెండో మ్యాచ్‌లో ఇరుజట్లు పరుగుల వరద పారించాయి. ఇరు జట్లుకు చెందిన బ్యాట్స్‌మెన్‌లు అర్థ సెంచరీలు సాధించారు. టాస్ గెలిచిన ఎస్‌ఆర్‌ఎం జట్టు బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన కేహెచ్‌ఐటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 114 పరుగులు చేసింది. జట్టులోని అఫ్రిద్ 10 బౌండరీలు, 4 సిక్సర్లతో 76 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎస్‌ఆర్‌ఎం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసి ఓటమి పాలైంది. జట్టులోని సిద్దార్థ్(51) నాలుగు బౌండరీలు, రెండు సిక్సర్లతో అర్థ సెంచరీ సాధించాడు. కళ్లం జట్టు బౌలర్ పవన్ 4 వికెట్లు సాధించి ఎస్‌ఆర్‌ఎం పతనాన్ని శాసించాడు. కళ్లం బ్యాట్స్‌మెన్ అఫ్రిద్(76) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

బౌలింగ్ బలం... ఆర్‌వీఆర్‌జేసీ విజేత..



మూడవ మ్యాచ్ విజేత ఆర్‌వీఆర్ జట్టు (ఇన్‌సెట్) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మోహన్ (ఆర్‌వీఆర్ జట్టు)

ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల- ఎస్‌వీఆర్ సాయి తిరుమల ఇంజినీరింగ్ కళాశాల జట్లు తలపడిన మూడో మ్యాచ్‌లో ఆర్‌వీఆర్ జట్టు బౌలర్లు సాయి తిరుమల ఓటమిని నిర్దేశించారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్‌వీఆర్ జట్టు కెప్టెన్ సత్య నమ్మకాన్ని నిలబెడుతూ ప్రత్యర్థి సాయితిరుమల జట్టును 50 పరుగులకే కుప్పకూల్చారు. సాయితిరుమల జట్టులోని బ్యాట్స్‌మెన్‌లు వ్యక్తిగతంగా రెండంకెల స్కోరు సాధించలేకపోయారు. ఆర్‌వీఆర్ బౌలర్లు ఇచ్చిన 14 ఎక్స్‌ట్రా పరుగులే సాయితిరుమల జట్టుకు అత్యధిక పరుగులుగా నిలిచాయి. ఆర్‌వీఆర్ జట్టులో కెప్టెన్ సత్య రెండు ఓవర్లకు ఏడు పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, మరో బౌలర్ మోహన్ రాణించి రెండు ఓవర్లకు ఏడు పరుగులు ఇచ్చి మూడు వికెట్లు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కైవశం చేసుకున్నాడు.

క్రీడాకారిణికి ఎంపీ నందిగం ఆర్థిక సాయం

ఉద్దండరాయునిపాలెం(తాడికొండ): బాడీ బిల్డింగ్‌లో ప్రతిభ చూపుతున్న పేద దళిత క్రీడాకారిణికి బాపట్ల ఎంపీ నందిగం సురేష్ సాయం అందించారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో వేమూరుకు చెందిన ఎస్తేరు రాణి ప్రతిభ చూపింది. శిక్షణ, ఇతర అవసరాల నిమిత్తం ఆర్థిక సాయం చేయాలని ఎంపీ నందిగం సురేష్‌ను కలసి ఇటీవల ఆమె కోరారు. స్పందించిన ఆయన రూ.1 లక్ష, మంతెనవారి పాలెం గ్రామానికి చెందిన కొర్రపాటి సురేష్ రూ.1 లక్ష, బాలసాని కిరణ్, రూ.1 లక్ష అందజేశారు. అరవింద అరసవల్లి ట్రస్టు చైర్మన్ ఏడాది పాటు జిమ్, డైట్ ఖర్చును భరిస్తానని ముందుకొచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బేతపూడి రాజేంద్రకుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్తేరు రాణికి సాయం అందజేస్తున్న ఎంపీ నందిగం సురేష్, మిత్రులు

అథ్లెటిక్స్‌లో శివ భార్గవ్‌రెడ్డికి స్వర్ణాలు

గురజాల: అథ్లెటిక్స్‌లో శివభార్గవ్‌రెడ్డి రెండు బంగారు పతకాలు సాధించాడు. మండలం పాత అంబాపురం గ్రామానికి చెందిన పాశం శివభార్గవ్‌రెడ్డి సాధించాడు. గుజరాత్‌లో 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ జూనియర్స్, సబ్‌జూనియర్ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ -2023 పోటీల్లో శివ భార్గవ్‌రెడ్డి లాంగ్ జంప్, 400 మీటర్స్ రన్నింగ్‌లో బంగారు పతకాలు సాధించాడు. శివ భార్గవ్ రెడ్డి తిరుపతిలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. బంగారు పతకాలు సాధించడానికి పారా స్పోర్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటరీ రామస్వామి, గుంటూరు జిల్లా సెక్రటరీ శ్రీనివాస గౌడ్ అభినందనలు తెలిపారు.



బంగారం పతకం సాధించిన శివ భార్గవ్ రెడ్డి (మధ్యలో)

రైతులకు ఆఖరు చాన్స్

పీఎం కిసాన్‌కు ఈ-కేవైసీ తప్పనిసరి

కొరిటిపాడు(గుంటూరు): ప్రధాన మంత్రి కిసాన్ పథకం కోసం రైతులు తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్(ఈ-కేవైసీ) చేయించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం ఆయన సాక్షితో మాట్లాడారు. త్వరలో 13వ విడత కింద పీఎం కిసాన్ ద్వారా రూ.2 వేలు చొప్పున రైతుల ఖాతాలకు జమ కానుందని పేర్కొన్నారు. దీనికి ప్రతి రైతూ ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. గతేడాది అక్టోబర్‌లో 12వ విడతగా విడుదల చేసిన మొత్తానికి ఈ-కేవైసీ తప్పనిసరి చేయగా.. రైతుల ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని ఆ నిర్ణయాన్ని సడలించి 13వ విడతకు వాయిదా వేశారని గుర్తు చేశారు. అందులో భాగంగా పలు దఫాలుగా గడువు పొడిగిస్తూ అవకాశం కల్పించారన్నారు. ఈ-కేవైసీ లేకపోతే ఇక నుంచి ఏటా మూడు విడతల్లో వస్తున్న రూ.6 వేలు పడవన్నారు. దీని ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.7,500 రైతు భరోసాకు కూడా భవిష్యత్తులో సాంకేతిక సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఉంటాయని పేర్కొన్నారు. రైతులు ఇదే ఆఖరు అవకాశంగా భావించి ఈ నెల 31వ తేదీ లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు. 31వ తేదీ తర్వాత వెబ్ పోర్టర్ క్లోజ్ అవుతుందన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 93,530 పీఎం కిసాన్ అకౌంట్లు ఉండగా... ఇంకా 18,454 మంది రైతులు ఈ-కేవైసీ పూర్తి కాక పెండింగ్‌లో నిలిచినట్లు డీఏఓ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హత ఉన్న ప్రతి రైతూ ఆధార్, దానికి అనుసంధానమైన ఫోన్ నంబరు, అలాగే ఓటీపీ నంబరు ఆధారంగా అథెంటిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. మీ-సేవ లేదా కామన్ సర్వీసు సెంటర్(సీఎస్‌సీ), రైతు భరోసా కేంద్రం వ్యవసాయ అసిస్టెంట్లను, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లను సంప్రదించి వేలిముద్రలతో ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తీతీతీ. pmkisan.gov.in అనే లింక్‌ను ఉపయోగించి స్వయంగా ఇంటర్‌నెట్ కలిగిన అండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో కూడా ఆధార్, ఫోన్ నంబరు ద్వారా వచ్చే రెండు ఓటీపీల ద్వారా చేసుకునే అవకాశం ఉందని ఆయన వివరించారు.

పీఆర్ డిప్లొమా ఇంజినీర్ల సంఘ పటిష్టతకు కృషి చేయాలి

గుంటూరు ఎడ్యుకేషన్: పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజినీర్ల సంఘ పటిష్టతకు సమష్టిగా కృషి చేయాలని ఏపీ పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజినీర్ల సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. జెడ్పీ ప్రాంగణంలోని పంచాయతీ రాజ్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన సంఘ ఉమ్మడి గుంటూరు జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కె.రవీంద్ర మాట్లాడారు. గత అక్టోబర్‌లో 14 డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి పొందిన మినిట్స్ ఆఫ్ మీటింగ్ అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రత్నప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సభ్యులంతా కలసిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ రాష్ట్ర కోశాధికారి ఎస్.మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, సహాయ కార్యదర్శి డీడీ రామరాజు, కృష్ణా జిల్లా అధ్యక్షుడు సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బీహెచ్ సాంబశివరావు, నాయకులు విజయకుమారి, విద్యాసాగర్, శ్రీనివాసకుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ రియాజ్ అహ్మద్

వీరాంజనేయస్వామి దేవస్థానంలో కలెక్టర్ పూజలు

చేబ్రోలు: ఖ్యాతి గాంచిన పొన్నూరు పట్టణంలోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ దంపతులు సహస్ర లింగేశ్వరస్వామి, సహస్ర లింగాలు, కాళభైరవ స్వామి, దశవతారాల దేవాలయాన్ని, పెద్ద గరుత్మంత స్వామిని, స్వర్ణ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య వారికి ఆలయాల విశిష్టతను తెలియజేసి, సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. రాధ, దేవాదాయ శాఖ, రెవెన్యూ అధికారులు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ట్రస్టుబోర్డు చైర్మన్ నాగసూరి ప్రతాప్ పాల్గొన్నారు.



కలెక్టర్ వేణుగోపాలరెడ్డిని సత్కరిస్తున్న పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య తదితరులు

విశాఖ నృత్యోత్సవంలో తెనాలి చిన్నారుల ప్రతిభ

తెనాలి: విశాఖ శాస్త్రీయ నాట్య గురువుల సమైఖ్య ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో ఆదివారం నిర్వహించిన శాస్త్రీయ, జానపద నృత్యోత్సవంలో తెనాలి కళ్యాణీ కూచిపూడి అకాడమీకి చెందిన 16 మంది చిన్నారులు అద్భుత నృత్య ప్రతిభను ప్రదర్శించారు. రోజంతా జరిగిన నృత్యోత్సవంలో చలమలశెట్టి సిస్టర్స్ మహతి-రిషిత, చంద్రిక, పరమేశ్వరి, ప్రియ, కార్తీక్, స్నుతిక, దివ్యాంశ, హిమవర్షిణి, నివేదిక, మౌనిక, మోక్షిక, బాల మహతి, వరలక్ష్మి, భువనేశ్వరి, ప్రణతి, యువికలు అన్నమాచార్య కీర్తనలు తరంగంలో నర్తించి 'నాట్య కిరణం' అవార్డును స్వీకరించారు. విశాఖ నాట్యగురువుల సమైఖ్య వ్యవస్థాపకులు తాళ్లపాక సందీప్, ఇతర నాట్య గురువులు వీరికి అవార్డు, ప్రశంసాపత్రం, జ్ఞాపికను బహూకరించారు. శిష్య బృందంతో నాట్య గురువు డాక్టర్ చల్లా బాలత్రిపురసుందరికి పాదపూజ చేయించి, 'గురు సామ్రాట్' అవార్డుతో సత్కరించారు.



'నాట్య కిరణం' అవార్డులతో చిన్నారులు